Regd. No. H/NL 18 విడిప్రతి 40 పైసలు శుక్రవారం 9-8-74


దెండామిందు సేవించండి, ఆయాసము
వెంటనే నివారణయగును. శక్తిప్రీగా
తగిపోయి హాయిగా నుండును.
'ఇసినోఫీలియా' కు చాలామంచిది.
వ్యాధిని శాశ్వతముగా నివారించి శరీ
రమునకు బలమునిచ్చును అత్యుత్తమ
ఔషధము వెల: 200 మి లీ రు 4-75
వి. యస్. శర్మా
రామమూర్తిపేట - నెల్లూరు



# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకటరామానాయుడుగారు

సంపుటి 46 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 32



నెల్లూరు శ్రీ లీలామహల్ లో
15-8-74 తేది నుండి
ఉదయం ఆటలో ప్రారంభం
DIRTY HARRY
భయంకర బడాచోర్
Stg: Clint East Wood


# ఆగస్టు నెలాఖరులోగా ఆర్గురినైనా మంత్రులుగా తీసుకోవలసిన అగత్యం

## ★ ఇరువురు మాజీ ఆర్థికమంత్రులు విజయభాస్కరరెడ్డి, భగవంత రావులలో ఎవరికైనా అవకాశం?
## ★ పిడతల రంగారెడ్డికి ఈసారి ఉపముఖ్యమంత్రిత్వం తప్పదా?
## ★ వీరమాచనేనికి మంత్రిత్వం లేదా?

( మా హైదరాబాదు విలేఖరి )

వచ్చే వారాంతానికి రాజకీయాకాశం నిర్మలమౌతుంది. అసెంబ్లీ సమావేశాలు పూర్తవుతాయి. రాష్ట్రపతి ఎన్నికకూడా జరిగిపోతుంది. అధిక ధరలు, ఇన్‌ఫ్లేషన్ను అదుపులో పెట్టడంవంటి ఆర్థికసమస్యలు మినహాయిస్తే-అంటే వాటిని అతిసామాన్యమని కొట్టివేయడంకాదు-కేంద్రనాయకుల దృష్టినంతా ఆకట్టుకొనే రాజకీయ సమస్యలు ఆ నాటికి ఏవీ మిగలవు.

బీహారుసమస్య రాజకీయ స్థాయిదాటి వ్యక్తిగత ప్రతిష్టల స్థాయి చేరుకుంది. జయప్రకాశ్ కారణాలు ఎన్నిచెప్పినా ఉద్యమపర్యవసానం రాష్ట్ర అసెంబ్లీ రద్దుకావడమేనని నిర్ద్వంద్వంగా తేలిపోయింది. వీధుల్లో సమస్యలు పరిష్కారం కావని నిరూపించడమే కేంద్ర కాంగ్రెసు నాయకుల బీహారు పాలసీ అంతరార్థం. అందుచేత రాష్ట్రపతి ఎన్నికలో బీహారు నుండి మెజారిటీ తమపాలసీయే సరియైనదని కేంద్రనాయకులు లోకానికి చాటాక బీహారు అసెంబ్లీని రద్దుచేస్తే ఆ సమస్య కూడా పరిష్కారం అవుతుంది. ఇటీవల బీహారు కాంగ్రెసు లెజిస్లేచరు పార్టీలో ముఠా తగాదాలుకూడా పరాకాష్ఠ నందుకున్నాయి. వండి, పగిలి, బద్దలుకాక ముందే ప్రధాని ఇందిర ప్రాయశ్చిత్త కర్మ చేయించడానికి నిర్ణయించినా ఆశ్చర్యపడనక్కరలేదు. సూచనలుమాత్రం స్పష్టంగా కనపడుతున్నాయి. ఆమె సహనానికైనా అవధులు ఉండకుండా పోతాయా?

మధ్యప్రదేశ్‌లో పరిస్థితులు తల్లక్రిందలైతేతప్ప ఆంధ్రప్రదేశ్ వ్యవహారాల పరిష్కారానికి కేంద్రనాయకులు ప్రాధాన్యం ఇవ్వకతప్పదు. ముఖ్యమంత్రి వెంగళరావు యూరోపు ఢిల్లీ వెళ్ళినప్పుడు మంత్రివర్గ విస్తరణ ప్రసక్తి తెస్తారనే రాజధాని రాజకీయ వర్గాల ఆలోచన. జిల్లాకాంగ్రెసు కమిటీల నిర్మాణంకూడా ముఖ్యవిషయం. రాష్ట్రంలో ఎన్నాళ్ళని వ్యక్తిపరమైన పార్టీవ్యవస్థ లేకుండా పెత్తందారీ పద్ధతి సాగుతుంది?

ముఖ్యమంత్రి భుజస్కంధాలమీదవున్న పరిపాలనాభారం కారణం ఆర్థికమంత్రి రామచంద్రారెడ్డి మరణంతో మరీ హెచ్చయిందికదా? ఇదివరకు ఉపముఖ్యమంత్రి బి. వి. కి చెందిన [illegible]

—కాలమ్ 7 పేజీలో


ప్రారంభం 9-8-74

# రూప్ కళా

★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★

## టెక్స్టయిల్సు షోరూమ్

ట్రంకురోడ్డు :: నెల్లూరు.

లక్ష్మీ విష్ణు, మధురా, ఖటావ్, అంబికా,
మఫత్‌లాల్, పోద్దార్, శక్తి, మున్నగు
అన్ని మిల్లుల వస్త్రములు
మిల్లురేట్లకే విక్రయించబడును.

## హైదరాబాదు లేఖ

[మొదటి పేజీ తరువాయి]

సామ్య, పరిపాలనశాఖలే అనాథలై వున్నాయి. దానితోపాటు యీనాడు ఆర్థిక, సేద్యశాఖ్యశాఖలకూడా వితంతుశాఖలుగా తయారయినాయి. "మమ" అనుకోవడానికి ఏ మంత్రో తాత్కాలికంగా "నియోగి" అయినా సేద్యశాఖ్యవంటి కామధేనువు సరైన నాధుడులేకపోతే వట్టిపోతుంది కదా!

అందుచేత ముఖ్యమంత్రికూడా కేంద్ర నాయకులపై వత్తిడితీసుకొని "ఔను" అనిపించుకోడానికి ఇది అదను. రాబోయే విధిర్మలా కాశంపై మనకు ఏ కొత్తతారలు కనపడతాయని తినమేషాలు లెక్కపెట్టవలసిన నవయు మిరి ఒక్కటిమాత్రం స్పష్టం; కొత్త మంత్రులను ఆగస్టు చివరిలోగా వేసుకోవడంలో రెండు అభిప్రాయాలు లేకపోయినా ఒక్కసారిగా పూర్తిగా మంత్రివర్గ విస్తరణ జరుపకపోవచ్చు.

ఈసారి ఆగష్టు ఆఖరికి మంత్రివర్గ విస్తరణే జరిగితే కొందరికింకా ఖాళీలు ఉండవచ్చును పోతే ఎందరు మంత్రులు, ఏ ఏ శాఖలకు ఎవరెవరిని ముఖ్యమంత్రి నియమిస్తారనేది మిలియన్‌డాలర్ల ప్రశ్నలు. ఎవరి ఊహఅయినా రైటు కావచ్చు; తప్పుకూడా కావచ్చు.

మరి కొన్ని అంచనాలు ప్రకారం ఊహించడం ఏమీ తేపబుకాదు. ఆర్థిక శాఖకు ఇద్దరు పాత మంత్రులున్నారు— విజయభాస్కరరెడ్డి, భగవంతరావు. విజయభాస్కరరెడ్డికి ఇంకా బ్రహ్మానందరెడ్డి వర్గీయుడనే గ్రహణం వదలలేదు. అయినకు కూడా బ్రహ్మానందరెడ్డి నాయకత్వాన్ని వదలినట్లు రుజువు చేసుకునే అవకాశాలు లభ్యంకాలేదు.

మరి విజయభాస్కరరెడ్డి కాదంటే— అవునంటే ఆయన శాసనసభా సభ్యత్వం పెద్ద సమస్యకాదు – ఆర్థికమంత్రిగా అనుభవం ఉన్నవాడు భగవంతరావు. పి. వి. ని వదలి ప్రధాని, కాంగ్రెసుతో ఉన్నవాడే కాక వెనకబడిన కులాల ప్రతినిధికూడా కాగలడు ఇదివరకు విజయభాస్కరరెడ్డి ఈ శాఖలో అనుభవం లేకపోయినా బ్రహ్మానందరెడ్డి ఆయనకు బాసటగా నిలబడ్డాడు; క్రమేణా ఆర్థికశాఖపై అధికారం సంపాదించుకున్నాడు ఆర్థిక మంత్రి కాకముందు భగవంతరావు కయితే మంత్రిగా పరిపాలనా విషయాలతో సంబంధం ఉంది–కనుక ఆర్థికశాఖ వ్యవహారాలు అవలీలగా తెచ్చుకోగలిగాడు.

ఈ నాడు ముఖ్యమంత్రి కొత్త వ్యక్తికి యీ శాఖను అప్పగించాలను కోవడం, సాహసమే కాగలదు గనుక బాగా పరిపాలనానుభవం ఉన్న వారిని ఎన్నుకోవాలి.

ఉపముఖ్యమంత్రిత్వానికి జనిరెడ్డి పేరు మొదట్లో వినపడింది. కాని ఆయన ఆరోగ్యం అంతంతమాత్రంగానే ఉంది. అసలు యీ సారి శాసనసభాసమావేశానికి ఆయన హాజరేకాలేదు. దనమోలు వెంకటరావే ఆయన భారాన్నికూడా మోస్తున్నాడు. అందుకని మొదట్లో అనుకున్నట్టు సభాపతి పిడతల రంగా రెడ్డి స్థానంగు, దండాయుధిరాజ్‌ల మంత్రిగా ఉపముఖ్యమంత్రి కాగల సావకాశాలున్నాయని కొందరి అంచనా.

తప్పనిసరిగా కొన్నిశాఖలకు మంత్రుల నియామకం ఈసారి జరగాలి. పోలీసు సాధారణ పరిపాలనశాఖలు, పట్టాభ్రత ప్రణాళిక అమలు వంటివి ముఖ్యమంత్రి చేతుల్లోనే ఉన్నా, రెవెన్యూ, ఎక్సైజు, వ్యవసాయ, నీటిపారుదలశాఖలకు వేర్వేరు మంత్రులు లేకుండా చాలారోజులు పరిపాలన జరగదు.

అంటే ఆగస్టు ఆఖరికి కనీసం ఆరుగురు మంత్రులయినా వేసుకోవల్సిన అగత్యం కనపడుతోంది. అందరికీ పూర్వానుభవం వుండాలంటే సాగేదికాదు.

ఒక్కటిమాత్రం నిజంకావచ్చు. పశ్చిమ గోదావరి రాజకీయాలకారణంగా చిరమామిళ్ళ నేని వెంకటనారాయణకు మాత్రం మంత్రిత్వం వచ్చేట్టులేదు అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షతకుకూడా అన్నీ సవ్యంగా సాగితే కొత్తవ్యక్తి అవసరం రావచ్చు ఇప్పటికి రాజకీయ తారాబలం, ఉగ్రదబలం ఇలాగ ఉంది! శాసనసభ్యులుమాత్రం యీ విషయంగూర్చి ఆలోచించనక్కే నటిస్తున్నారు.

— —

## జిల్లావార్తలు

(12వ పేజీ తరువాయి)

ఎం. ఎ., ఎల్. ఎల్. బి. కార్యదర్శిగా, కందగడ్డల వెంకటేశ్వర్లు సహాయ కార్యదర్శిగా, జొన్నా బాలయ్య కోశాధికారిగా ఎన్నుకోబడినారు.




ఐదేళ్ళ క్రితం ఆగస్టు 10 తేదీ
దివంగతుడైన సహృదయుడు

**శ్రీ పొన్నలూరు శ్రీనివాసులురెడ్డి**

స్మృతికి స్నేహాంజలి ఘటిస్తున్నాము.

దేవిరెడ్డి విష్ణుప్రసాదరెడ్డి
దేవిరెడ్డి అనిల్‌కుమారరెడ్డి

CTC
GARUDA

**గరుడ**

**చిట్ అండ్ ట్రేడింగు కంపెని ప్రై. లిమిటెట్**

రిజిస్టర్డు ఆఫీసు: బొంబాయి-50    సెంట్రల్ ఆఫీసు: మద్రాసు-18.

**నెల్లూరు బ్రాంచి**

6/44, పప్పులవీధి స్టోన్‌హవుస్‌పేట, నెల్లూరు

మా మొదటి రు. **50,000** లు చిట్ గ్రూపు పాట
12-8-74 తేది ప్రారంభమగునని
ఖాతాదారులకు తెలియబరచుటకు సంతసించుచున్నాము.

చిట్ గ్రూపు పూర్తియగుటకు సహకరించిన
మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు, కంపెనీ ఆర్గనైజింగ్ మేనేజరు, ఫీల్డుస్టాఫ్‌కు
మా హృదయపూర్వక అభినందనలు.

Estd : 1966    Phone : 1292

**M. B. B. S.**

ప్రవేశ పరీక్షకు అద్భుతమైన తర్ఫీదు

**12-8-74 నుండి క్లాసులు ప్రారంభం**

**పి. టి. కాలేజి**

పెద్దబజారు :: నెల్లూరు

గత 8 సంవత్సరాల ట్యుటోరియల్ చరిత్రలో
నాటికి, నేటికి,
సాటిలేని మేటి విద్యాసంస్థ!

**X Class, Matric, Inter & Degree Class**
విద్యార్థులకు

**గ్యారంటీ Class or Pass**

—జె. ప్రసాద్, ప్రిన్సిపాల్.



**వివాహమునకు–ముందు–వెనుక**
**పోయినయవ్వనమును తిరుగా పొందండి!**

విద్యార్థి వికారమైనమదిగులువలన వచ్చు పురుషత్వంతక్కువ ఇంద్రియ బలహీనత, బాల్యంలో స్వప్నదోషం, స్వప్నస్ఖలిత శరీర బలహీనత, అజీర్ణం, మలబద్ధకం, శీఘ్రస్ఖలితం మూత్రంలో ఇంద్రియం కలిసిపోవుట, నరముల బలహీనత, వివాహమైనతర్వాత నిరుత్సాహం కలుగుట యిటువంటి గుణములుగలవారు శృంగార రహస్యనిపుణులైన

**డా. సూరజ్ చౌదరిగారిని** సంప్రదించండి.

**సూరజ్ చౌదరి డిస్పెన్సరి** కో-ఆపరేటివ్‌బ్యాంకు ఎదుట,
(మదీనా హాటళ్ళంపెంట ప్రక్కన) 16/112, ట్రంకురోడ్డు—నెల్లూరు.

